# ఎంపీ ధర్మపురి అర్వింద్ కృషితో కోరుట్లలో జవహర్ నవోదయ పాఠశాల...



కోరుట్ల మే 31 (వుదయం ప్రతినిధి): నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ కృషితో కోరుట్లలో జవహర్ నవోదయ పాఠశాల ప్రారంభం అభినందనియమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అన్నారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ కృషితో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రెండు ప్రతిష్టాత్మకమైన కేంద్రీయ నవోదయ విద్యాలయాలు మంజూరు అయ్యాయని అందులో ఒకటి జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేయడం అనేది ప్రతిష్టాత్మకమైన నిర్ణయమని ధర్మపురి అర్వింద్ కు కోరుట్ల నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ విద్యా సంవత్సరమే తాత్కాలిక భవనంలో తరగతులు నిర్వహించాలని జవహర్ నవోదయ ఉమ్మడి కరీంనగర్ ప్రిన్సిపల్ కు జవహర్ నవోదయల హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ గోపాలకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారనీ జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు కానున్న నవోదయ పాఠశాలకు కోరుట్ల పట్టణం శివారులో గల జంబిగద్దే ప్రాంతంలోని 923 సర్వే నెంబర్ లో 30 ఎకరాలు కేటాయించారని ప్రస్తుతానికి నవోదయ స్కూల్ విద్యా సంవత్సరం ఈ సంవత్సరం ప్రారంభం అవ్వడంతో తాత్కాలిక భవనంగా కోరుట్ల పట్టణంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ తో పాటు నెల క్రితం వరకు కొనసాగిన అగ్రికల్చర్ బీఎస్సీ హానర్స్ విద్యార్థులు ఉన్న భవనాన్ని కేటాయించడమే కాకుండా తాత్కాలిక భవనం మరమ్మత్తుల కోరకు ఎంపీ నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సంజయ్ కుమార్



జగిత్యాల మే 31 (వుదయం ప్రతినిధి) పెగడపల్లి మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కాసుగంటి రాజేందర్ రావు తల్లి కాసుగంటి ప్రమీల మరణించగా వారి పార్థివదేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్.

# అక్రమంగా గోవులను తరలించకుండా మండలంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలి

- సబ్ ఇన్స్పెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన మల్యాల మారుతి



కోరుట్ల మే 31 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో బక్రీద్ పండగ సందర్భంగా అక్రమంగా గోవులను తరలించకుండా మండలంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలనీ కోరుతూ కథలాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కు భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాంధారి శ్రీనివాస్ కాసోజీ ప్రతాప్ కథలాపూర్ మహేష్ నరెడ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి మల్యాల శ్రీకర్ సాంతారం గంగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెస్టారెంట్లు బేకరీలు దాబాలలో తనిఖీలు... జరిమానాలు...

- కోరుట్ల మున్సిపాలిటీలో ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు...



కోరుట్ల మే 31 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎ మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు బేకరీలు దాబాలలో నిల్వ ఉంచిన పదార్థాలు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు శనివారం తనిఖీ చేపట్టారు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు బేకరీలు టిఫిన్ సెంటర్లు లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ నిలువ ఉంచిన పదార్థాలను స్వాధీనం పరుచుకొని సుమారుగా 10 వేల 500 రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ ఏ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించాలి లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని ఆయన తెలపడం జరిగింది వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి పొడి హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్డబ్ల్యూఎం - 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్ బాలే అశోక్ లు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి మహేష్ మున్సిపల్ సిబ్బంది హేమంత్ జవాన్ రమేష్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిరామ దేవాలయ రీనవేషన్ కమిటీ ఏర్పాటు...



కోరుట్ల మే 31 (వుదయం ప్రతినిధి): దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ సాయిరామ దేవాలయం కోరుట్ల దేవాలయమునకు కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ఉత్తర్వుల ప్రకారం ఇట్టి దేవాలయమునకు రీనవేషన్ కమిటీ వేయగా అట్టి కమిటీ సభ్యులు బాలే నర్సయ్య గడ్డం కిరణ్ నేమూరి భూమయ్య పెంట అరవింద్ అల్లే సదాశివ్ నిమ్మల శ్రీనివాస్ రాచకొండ దేవరరాజం కోటగిరి నాగభూషణం చిలివేరి విద్యాసాగర్ మొత్తం 9 మంది తో కూడిన కమిటీ వేయగా శనివారం అట్టి కమిటీ సభ్యులను దేవాలయమునకు ఆహ్వానించి వారిని శాలువాలతో సత్కరించి కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వుల కాపీని వారికి అందజేసినట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి కే కాంత రెడ్డి తెలిపారు.

# ముగిసిన వృత్యంతర శిక్షణ...



జగిత్యాల మే 31 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగిత్యాల జిల్లా తెలుగు పండిట్ ఉపాధ్యాయుల 5 రోజుల వృత్యంతర శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొనీ ప్రసంగించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం అనుగుణంగా బోధన చేయాలని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని విధంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు పేద మధ్య తరగతి ప్రజలు చదివే పిల్లలకు ప్రైవేట్ కి దీటుగా ఉపాధ్యాయులు బోధన చేయాలని ప్రతి ఉపాధ్యాయుడు కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికత నేర్చుకొని విద్య బోధన చేయాలన్నారు గురువులు విద్య తో పాటు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలని చెడు అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలన్నారు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారనీ అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం సైన్స్ ల్యాబ్ లు మంజూరు చేయటం జరిగిందన్నారు ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారు రాజకీయాల్లోకి రాకముందే జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులకు స్వచంద సంస్థ ద్వారా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో డిఈఓ రాము నాయక్ మాజీ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్ రావు కోర్సు డైరెక్టర్ బాసిత్ ఎస్ ఓ రాజేష్ ఎస్ ఆర్ పి మనోహర్ చారి ఉపాధ్యాయ సంఘం నాయకులు నరేందర్ రావు ప్రసాద్ రావు డి ఆర్ పి శివ ప్రసాద్ ఉపాధ్యాయులు కటకం నరేందర్ సూర్య నారాయణ సంద రాజేందర్ గంగన్న బాపు రహీం సంధ్య రాణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నేతలు...



కోరుట్ల మే 31 (వుదయం ప్రతినిధి) కొరుట్ల మండల నూతన తాహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ చైతన్య ను శనివారం కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో పూల బొకేని అందజేసి శాలువాతో సన్మానించారు అనంతరం తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకొని సమస్య పరిష్కారానికి న్యాయమైన నిర్ణయాలు తీసుకోవడమే నా ప్రథమ కర్తవ్యమని వృద్ధులు సామాన్యులు బలహీన వర్గాలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్ ప్రధాన కార్యదర్శి నజిమోద్దీన్ కార్యదర్శి దండవేణి వెంకటేష్ సహాయ కార్యదర్శులు చెట్మెల్లి రంజిత్ గుప్తా ఏంబేరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై జిల్లా షీ టీం బరోసా టీం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు...




జగిత్యాల మే 31 (వుదయం ప్రతినిధి): మహిళల రక్షణ వారి చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మహిళల పై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై షీ టీం భరోసా సెంటర్ యొక్క పని తీరు గురించి జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ క్యాంప్ లో ప్రభుత్వ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బరోసా కేంద్రం షీ టీం వారు పిల్లలు మహిళలు అనుభవించే వేధింపులు హింసకు చట్ట పరంగా ఉన్న పరిష్కారాలను వివరించారు అవసరమైనప్పుడు పోలీసుల సహాయాన్ని తీసుకోవాలంటూ సూచించారు నేరుగా సంప్రదించలేను వారు షీ టీం నెంబర్ కి 8 7 1 2 6 7 0 7 8 3 సంప్రదించాలన్నారు ఉపాధ్యాయులు సమాజాన్ని మోల్డ్ చేసే ముఖ్యమైన స్థంభాలని అభివర్ణించారు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మహిళా చట్టాలు లైంగిక వేధింపుల నివారణ చట్టం (పోక్సో యాక్ట్) వంటి చట్టాలపై అవగాహన కలిగించాలన్నారు ఉపాధ్యాయులు విద్యార్థుల నైతిక అభివృద్ధికి మద్దతుగా ఉండాలని వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని చట్టబద్ధంగా పరిష్కరించే దిశగా ముందడుగు వేయాలన్నారు ఈకార్యక్రమంలో సిసిఎస్ ఎస్ఐ రవీందర్ భరోసా సెంటర్ కోఆర్డినేటర్ అనూష సపోర్ట్ పర్సన్స్ సుజాత సౌజన్య మహిళా కానిస్టేబుల్ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల నిర్వీర్యానికే సర్దుబాటు ఉత్తర్వులు...

- సర్దుబాటు విరమించుకోవాలని ఎస్టీయు డిమాండ్...



జగిత్యాల మే 31 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని ఓ వైపు ఆదేశిస్తూ ప్రస్తుతం విద్యార్థుల ఉన్న సంఖ్య ఆధారంగా సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సరి కాదని స్టేట్ టీచర్ యూనియన్ (ఎస్టియు) జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ బైరం హరికిరణ్ విమర్శించారు శనివారం జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ అభ్యసనా సామర్థ్యాలను పెంచాలని అందుకు ఉపాధ్యాయులే బాధ్యత వహించాలని చెప్పిన ప్రభుత్వ అధికారులు సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను లేకుండా చేయడానికి పూనుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఏటేటా తగ్గిపోతుందని ఈసంవత్సరం నమోదు పెంపుకోసం సమిష్టిగా కృషి చేద్దామని చెప్పిన విద్యాశాఖ అధికారులు ఏకపక్షంగా సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు పాఠశాలలు ప్రారంభం కాకుండానే విద్యార్థుల నమోదును పట్టించుకోకుండా జూన్ 13 నాటికే సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలని తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు సంఘాలు కోరుతున్నా పట్టించుకోకుండా ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు పేరిట ఇతర పాఠశాలలకు తరలించాలనే నిర్ణయం ప్రాథమిక విద్యా రంగానికి గొడ్డలి పెట్టని దానిని తక్షణమే విరమించుకోవాలన్నారు జులై 31 వరకు ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఆగస్టు ఒకటి తరువాత సర్దుబాటు చేయాలని కోరారు 10 మంది లోపు ఒక ఉపాధ్యాయుడు 11 నుండి 60 మంది వరకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండాలని ఆదేశించడం ఆశాస్త్రీయం అన్నారు అనేక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 లోపే ఉంటుందని ఉన్న ఉపాధ్యాయులను తొలగిస్తే తల్లిదండ్రులకు నమ్మకం ఎలా కలుగుతుందో అధికారులు ఆలోచించాలన్నారు కనీసం 40 వరకు ఇద్దరు 41 నుండి 60 వరకు ముగ్గురు 61 నుండి 90 వరకు నలుగురు ఉండే విధంగా నిబంధనలు సవరించాలని ఎస్టియు డిమాండ్ చేసింది ప్రాథమిక పాఠశాలలను సహజమరణానికి గురిచేసే ఈ సర్దుబాటు ఉత్తర్వులు ఆర్ సి నంబర్ 1267/ సర్ -III-1/ 2024 తేదీ 28 5 2025 ను జిఓ 25 లను సవరణ చేయాలని కోరారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలకు అధికారిక ఆహ్వానం ...




కోరుట్ల మే 31 (వుదయం ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలో జూన్ 2న అధికారికంగా నిర్వహించే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీకి చెందిన నలుగురి బృందాన్ని ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది జగిత్యాల జిల్లాకు చెందిన ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి చెన్నమనేని శ్రీనివాస రావు గుగ్గిల్ల రవిగౌడ్ లను జగిత్యాల జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమాలతో పాటు జూన్ 2న జరిగే వేడుకలకు ఆహ్వానించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సూచిస్తూ తెలంగాణ ప్రభుత్వ కార్యదర్శి (జీఏడి పొలిటికల్) ఎం రఘునందన్ రావు శనివారం (31 5 2025) ఉత్తర్వులు జారీ చేశారు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమం సమగ్ర ఎన్నారై పాలసీ పై అధ్యయనం చేయడానికి రెండేళ్ల కాలపరిమితితో ఎన్నారై అడ్వయిజరీ కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 10న జిఓ విడుదల చేసిన విషయం తెలిసిందే ఈ కమిటీలో వైస్ చైర్మన్ తో సహా నలుగురు జిల్లా వాసులకు చోటు దక్కడం విశేషం.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ...

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



కోరుట్ల మే 31 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శనివారం తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ జిల్లాలోని కోరుట్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మోహన్ రావు పేట్ రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమం ఏర్పాట్లు చేశారు కోరుట్ల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి అయినవి 414 ఇందులో 5 గ్రామాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పంపిణీ చేసినవి 114 కోరుట్ల మండలంలో మిగతా ఇండ్ల మంజూరి పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను వారి వారి గ్రామాలలో ఇవ్వడం జరుగుతుందనన్నారు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి హౌసింగ్ పిడి ప్రసాద్ ఎమ్మార్వో కృష్ణ చైతన్య ఎంపీడీవో రామకృష్ణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మృతిని భౌతిక కాయానికి పూలమాల వేసిన రంగారెడ్డి



రాయపర్తి మే 31 (వుదయం ప్రతినిధి):మండలం కాట్రపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముప్పిడి పెద్ద సంజీవ, సంపత్ తండ్రి ముప్పిడి యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా భౌతిక కాయానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగారెడ్డి పూలమాల వేసినివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్, పార్టీ నాయకులు గుమ్మడిరాజ్ వెంకన్న, పిట్టల వెంకటయ్య, ముప్పిడి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి.

## మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు



పర్వతగిరి, మే 31 ( వృదయం ప్రతినిధి ) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పత్రిక ప్రకటనలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి వర్యులు, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు, ఎంతో మంది ఆత్మ బలిదానాల త్యాగాలు ఫలితం, ఎన్నో కేసుల, ఎన్నో అవమానాలు,జీవితం మొత్తం తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం సందర్భంగా, వర్ధన్నపేట, పాలకుర్తి నియోజకవర్గం లలో మున్సిపల్ పరిధిలో ప్రతి మండలంలో , ప్రతి గ్రామంలో , ప్రతి వార్డులో , పార్టీ కార్యాలయాల్లో , జాతీయ జెండాను , పార్టీ జెండానుఆవిష్కరించలని పాలకర్తి, వర్ధన్నపేట నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి మాజీ మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు ,యువకులకు , తెలిపారు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతగానో కృషి చేసినటువంటి గొప్ప వ్యక్తులను వారు చేసిన ఉద్యమ పటిమను గుర్తుకు చేసుకోవాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వ్యక్తం చేసారు.

# సీపీఐ ఊర్కొండ మండల కార్యదర్శిగా దార దాసు ఎన్నిక



ఊర్కొండ న్యూస్ 31 (వృదయం ప్రతినిధి) భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఊర్కొండ మండల కార్యదర్శిగా దార దాసును ఏక గ్రీవంగా ఎన్నిక చేసినట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ నరసింహ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈనెల 29న కల్వకుర్తి పట్టణంలో జరిగిన సీపీఐ 3వ మహాసభల్లో ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ ఊర్కొండ మండలంలో సీపీఐ పార్టీ బలోపేతానికి శాయశక్తుల కృషి చేసి గ్రామ గ్రామాన ఎర్రజెండాలు ఎగుర వేస్తామని తెలిపారు. నాపై నమ్మకంతో మండల కార్యదర్శి పదవీ ఇచ్చిన సిపిఐ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అభయ ఆంజనేయస్వామి

## విగ్రహం పద్మాలు ధ్వంసం.



ఖానాపురం మే 31 (వృదయం ప్రతినిధి) మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి పక్కనే పై బస్టాండ్ సొసైటీ గోదాం ఎదురుగా ఉన్న అభయ ఆంజనేయస్వామి విగ్రహా%శీ% పద్మాలను (తామరపువ్వు)ను గుర్తు తెలియని వ్యక్తి ధ్వంసం చేశాడు, విగ్రహం పద్మాలను ధ్వంసం చేసిన వ్యక్తిని గ్రామస్తులు ఊరు చివర పట్టుకుని దేహశుద్ధి చేసి వదిలిపెట్టారు. ధ్వంసం చేసిన వ్యక్తిని గ్రామస్తులు ఎంత పలకరించిన మూగవానిగా నటించడం జరిగినట్టు పలువురు తెలిపారు. ఇట్టి విషయమే గ్రామంలో చర్చ జరుగుతుంది. ధ్వంసం చేసిన వ్యక్తి పిచ్చివాడా మంచివాడ ఉగ్రవాద అనే విషయంలో గ్రామంలో చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా గ్రామంలోని గ్రామస్తులు అలర్ట్ గా ఇండ్ల వద్ద ఉండడం మంచిదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇట్టి విషయమే స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతిని వివరణ కోరగా తన దృష్టికి రాలేదని గ్రామస్తులు కూడా ఎవరు ఫిర్యాదు చేయలేదని ఎస్ఐ తెలుపుతూ, ఇలాంటి సంఘటనలు గ్రామంలో జరిగినప్పుడు తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్తులకు ఎస్ఐ తెలిపారు.

# పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సత్కరించిన ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి మే 31(వృదయం ప్రతినిధి) పోలీస్ శాఖలో 36 ఏళ్లుగా సేవలందించి శనివారం పదవీ విరమణ పొందిన ఇద్దరు ఏఎస్సైలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే ఘనంగా సత్కరించి, గృహపకరణాలు అందజేశారు. భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న పల్నాటి సాంబయ్య, ఘనపురం పోలీస్ స్టేషన్ ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న పోరిక రతన్ సింగ్ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. సుమారు 36 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందించిన అధికారుల అనుభవాలను నూతనంగా పోలీస్ శాఖలో భర్తీ అయిన అధికారులు సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. పోలీసు శాఖ నుండి పదవీ విరమణ పొందిన అధికారులు మరియు సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విశ్రాంత ఉద్యోగులుతమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి ఏ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం, శ్రీకాంత్, కిరణ్, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, విశ్రాంత ఏఎస్సైల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సిందూర్ లొ పాల్గొని.

## -పర్వతగిరి మండలం అన్నారం ( దుప తండా ) గ్రామం ఇంటికి వచ్చిన జవాన్ కు ఘణ సన్మానం.



పర్వతగిరి,మే 31 ( వృదయం ప్రతినిధి ) : వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దూప తండా గ్రామానికి చెందిన బానోత్ మోహన్ ఐ టి బి పి జవాన్ పహాల్గమ్ ఘటన తర్వాత భారత దేశం ఆపరేషన్ సింధూర్ సైనిక చర్యలో భాగంగా పాల్గొని తిరిగి వచ్చిన దూపతండా కు చెందిన బానోత్ మోహన్ ను వారి ఇంటి లొ ఘనంగా సన్మాన%శీ% జరిగింది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దూప తండా గ్రామానికి చెందిన బానోత్ మోహన్ ఐ టి బి పి జవాన్ గా కాశ్మీర్ లొ విధులు నిర్వహిస్తున్నాడు. పహాల్గమ్ దుర్ఘటనకు ముందు సెలవులపై ఇంటికి రాగ కాశ్మీర్ హెడ్ క్వార్టర్ నుండి మెసేజ్ రాగానే వెంటనే డ్యూటీ కి వెళ్లి ఆపరేషన్ సిందూర్ లొ భాగంగా పాకిస్థాన్ బార్డర్ లొ ఉగ్రవాదులతో పోరాడి విధులు నిర్వర్తించి ఇంటికి వచ్చాడు. దూప తండా గ్రామం మాజీ సర్పంచ్ ధర్మసోత్ జాంరి, స్థానిక నాయకులు బానోత్ మోహన్ ను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమం లొ ధరమ్ సోత్. దుల్య, రమేష్, యాకుబ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుని కుమారుని వివాహానికి హాజరైన టీఎస్ ఎమ్మార్పీఎస్.

## జిల్లా అధ్యక్షుడు. ఎలుకటి .రాజయ్య మాదిగ.



భూపాలపల్లి మే 31 (వృదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని ముఖ్య నాయకులైనటువంటి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అయినటువంటి మైస దేవేంద్ర రమేషు కుమారునికి వివాహానికి టీఎస్ ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య మాదిగ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆశీర్వచనాలు అందజేశారు అలాగే నూతన దంపతులు నిండు నూరేళ్లు కలకాలం సంతోషంగా జీవించాలని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మైస బాలయ్య ఎలుకటి. సదానందం సంతోష్ రెడ్డి వివిధ ముఖ్య నాయకులు ఎంఆర్పిఎస్ కార్యకర్తలు మేరుగు సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఏదైనా ఆలోచన మాత్రమే చేస్తుంది ఆచరణలో పెట్టాల్సింది అధికారులే

## రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు




జయశంకర్ భూపాలపల్లి మే 31(వృదయం ప్రతినిధి) ప్రభుత్వం ఏదైనా ఆలోచన మాత్రమే చేస్తుందని ఆచరణలో పెట్టాల్సింది అధికారులేనని, మీలాంటి అధికారులు సమగ్ర కార్యాచరణతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల సరస్వతి పుష్కరాలు విజయవంతం అయ్యాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు ఘనంగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు నిర్విరామంగా కష్ట పడ్డారని తెలిపారు. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తేనే అది అమలు అవుతుందని నిరూపించారని, పుష్కరాలు వల్ల ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినట్లు తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సరస్వతి పుష్కరాల' నిర్వహణను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుని నిర్బహించినట్లు తెలిపారు. పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం 40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నిజానికి పుష్కరాల నిర్వహణ అంత తేలిక కాదని, ఏ చిన్న పొరపాటు జరిగినా, నిర్లక్ష్యంగా ఉన్నా జరిగే నష్టం అంతా ఇంతా కాదని పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉంది పనులు చేయడానికి ఆటంకం ఏర్పడింది, అయినా ఇంజినీరింగ్ అధికారులు పనులను. పూర్తి చేశారని అభినందించారు. మనకు చాలా తక్కువ సమయం మాత్రమే ఉంది అయినా మీరంతా కష్టపడి ఒకరికొకరు సమన్వయం చేసుకుని... ఒక టీం వర్క్ లా పనిచేసి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించారని హర్షం వ్యక్తం చేశారు. సుమారు 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి... ఆ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకున్నారంటే అందుకు కారణం మీరేనని, మీరు పడిన శ్రమ మీరు చూపిన చొరవ విజయానికి కారణం అయ్యాయన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గ నిర్దేశనంలో 33 శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ మూడు నెలలు చాలా కష్టపడ్డారని, పుష్కరాలను విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భద్రత, నీటి సరఫరా, అన్నదానం, మెడికల్ సౌకర్యాలు, శౌచాలయాలు, విద్యుత్, పారిశుధ్యం, మీడియా కవరేజి ఇలా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేశారన్నారు. యంత్రాంగం కృషి వల్లే తెలంగాణలో తొలిసారిగా కాశీ పండితుల చేతుల మీదుగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహించిన "సరస్వతి నవరత్న మాలా హారతి" కార్యక్రమం మొత్తం పుష్కరాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ పుష్కరాల ద్వారా ఆర్టీసీకి సుమారు 10 కోట్ల ఆదాయం వచ్చిందని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశాన్ని వినియోగించుకొని లక్షలాది మంది సోదరీమణులు పుష్కరాలకు విచ్చేశారని అన్నారు. 12 రోజుల పాటు దాదాపు 9 వేల ట్రిప్పులు బస్సులు నడిచాయని తెలిపారు. కొందరు సరస్వతి పుష్కరాలు విజయవంతం కాకుండా చేయాలని కుట్రలు పన్నారని, చిన్న చిన్న అంశాలను భూతద్దంలో చూపించే ప్రయత్నం చేశారని, అయినా భక్తులు అవన్నీ ఏమి పట్టించుకోకుండా లక్షలలో పుష్కర స్నానాలు చేశారని అన్నారు. మీడియా మిత్రుల సహకారం గురించి ఈ రోజు ప్రత్యేకంగా చెప్పుకోవాలని, ఎప్పటి కప్పుడు పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని భక్తులకు తెలియజేసి విజయవంతంగా కావడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ సహకారం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు. స్వచ్ఛంద సంస్థల కృషి ప్రశంసనీయం. వారికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఇది మొదటి అడుగు మాత్రమేనని రానున్న గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ విషయంలో అసలు రాజీ పడబోమని, ఈ పుష్కరాల్లోని లోటుపాట్లను గుర్తించి అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని అన్నారు. ముఖ్యంగా యంత్రాంగం యొక్క పాత్ర చాలా కీలకమని ప్రభుత్వం మీ వెంట ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు కాళేశ్వరానికి వెళ్లే జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో కాళేశ్వరం, ఇతర ప్రాంతాల్లో కొత్త బస్సు డిపోల నిర్మాణానికి శ్రీకారం చుడతామని అన్నారు. ఓవైపు అభివృద్ధి. మరోవైపు సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే తొలిస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే ఉచిత బస్సు, 200 లోపు యునిట్లు ఉచిత విద్యుత్, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి లాంటి అనేక ప్రతిష్ఠాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామని, అయినా కొందరు పనిగట్టుకొని మేం ఏమి చేయడం లేదంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.



ఈ పుష్కరాల స్ఫూర్తితో అధికారులు మరింత జోష్ తో... టీం వర్క్ తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆలోచనలు, ప్రాధాన్యాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అభినందించారు. ప్రమాదంలో మరణించిన కొమరవెల్లి గ్రామస్థులకు లక్ష రూపాయలు ఎక్సగ్రేషియా ప్రకటించారు. అలాగే వడదెబ్బకు గురై మరణించిన పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూలి యంత్రాంగమంతా ఒకతాటిపై నిలబడి అహర్నిశలు శ్రమించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. సమగ్ర ప్రణాళికలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. 12 రోజులపాటు సరస్వతి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించామని ప్రతి ఒక్కరిని అభినందించారు. మూడు నెలల ముందు నుంచి సమగ్ర ప్రణాళికలు చేశామని 12 సంవత్సరాలకు వచ్చే పుష్కరాలను ప్రణాళికలు ప్రకారం నిర్వహించామని తెలిపారు. రోజురోజుకు భక్తులు రద్దీ పెరిగిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా నిర్వహించామన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు తెలిపారు. కాళేశ్వరం చిన్న గ్రామమైనప్పటికీ 30 లక్షలు కంటే ఎక్కువ మంది భక్తులు భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ప్రతి ఒక్కరి కాంట్రిబ్యూషన్ 12 రోజులు రేయింబవళ్ళు విధులు నిర్వహించారని అన్నారు. పుష్కరాలు ముందు పుష్కరాలు తర్వాత పారిశుధ్య కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యమని ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ ఎలాంటి అంతరాయం లేకుండా 24ి7 నిరంతరం విద్యుత్ అందించారని అభినందించారు. వర్షాలు వచ్చి రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడిన 30 నిమిషాల్లో విద్యుత్ సేవలు పునరుద్ధరించారని అభినందించారు. సింగరేణి రెస్క్యూ సిబ్బంది, ఎన్డిఆర్ ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, మెడికల్ సిబ్బంది వడదెబ్బ నుండి భక్తులను కాపాడారని తెలిపారు. పోలీస్ శాఖ వాహన రద్దీ పెరుగుతున్న క్రమంలో రాత్రికి రాత్రే పార్కింగ్ ఏర్పాటు చేసి ఉచిత షటిల్ బస్సులు ఏర్పాటు చేసి భక్తులను తరలించారని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ నిరంతరాయ మంచినీరు సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారని అన్నారు. 45 డిగ్రీలు కంటే ఎండ తీవ్రత అధికంగా ఉన్నది, అనుకోకుండా అధిక వర్షపాతం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ముందుకెళ్లామని తెలిపారు. దేవాదాయ ధర్మదాయ శాఖ పనితీరును ఆయన అభినందించారు. దేవాలయంలో భక్తులు నియంత్రణ చర్యలు రెడ్డిని చాలా బాగా మేనేజ్ చేశారని అభినందించారు. ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు కార్యాచరణలతో ముందుకు వెళ్ళామని సీఎస్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, డైరెక్టర్ తదితరులు సలహాలు సూచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఆయన తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రతిరోజు పర్యవేక్షణ చేశారని వారి సూచనలు విజయవంతానికి ఎంతగానో దోహదపడ్డాయని తెలిపారు. అనంతరం పుష్కరాల విధులు నిర్వహించిన జిల్లా అధికారులను, సిబ్బందిని శాలువా, మెమెంటో తో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ వరంగల్ ఆర్ ఎం విజయభాను, ఆర్డిఓ రవి, ఎస్పి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# న్యాయం కావాలి : బాధితుడు కృష్ణ

- ‘ఎంజీఎం’ నిపుణుల నివేదిక కోసం బాధితుడి ఎదురుచూపులు
- ‘బంధన్’ ఘటనపై ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్ట్ వచ్చేదెప్పుడు?
- 8 నెలలు దాటుతున్నా ఫిర్యాదుపై కనీస పట్టింపు లేదు
- ఐఎంఏ సమక్షంలో తప్పు ఒప్పుకున్న సదరు ఆస్పత్రి వైద్యులు!
- ఆ నివేదిక ఆధారంగానే చర్యలు అంటున్న డీఎంహెచ్‌వో!

వరంగల్, మే 31(వృదయం జిల్లా ప్రతినిధి) : తనకు జరిగిన అన్యాయంపై త్వరితగతిన విచారణ చేపట్టి న్యాయం చేయాలని బంధన్ హాస్పిటల్ బాధితుడు కృష్ణ వేడుకుంటున్నారు. గతేడాది బంధన్ ఆస్పత్రిలో తనకు అన్యాయం జరిగిందని.. పలు విభాగాల అధికారులను కలిసి ఫిర్యాదు చేసినా.. ఇంకా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్జరీ, పోస్ట్ ఆఫ్ కేర్‌లో ‘బంధన్’లో జరిగిన క్షమించరాని నిర్లక్ష్యంతో తాను జీవితపు చరమాంకానికి వెళ్లి బయటపడ్డానని వెల్లడించారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు.. కాసుల కాంక్షతో.. వ్యాపార దృక్పథంతో.. సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని విమర్శిస్తున్నారు. తనకు జరిగిన అన్యాయంపై అధికారులకు కంప్లయింట్ చేసి 8 నెలలు దాటుతున్నా కనీస పట్టింపు లేకపోవడం సరికాదని, ఈ లెక్కన వ్యవస్థలో సామాన్యులకు న్యాయం అందడం, తప్పు చేసిన వారిపైన చర్యలు అంతంతమాత్రమేననే భావన ఏర్పడుతోందని పేర్కొన్నారు. పూర్తి వివరాల్లోకెళితే బాధితుడు కృష్ణ తెలిపిన ప్రకారం.. బంధన్ హాస్పిటల్ వైద్యుల నిర్వాకం వల్ల తాను ప్రాణాపాయ స్థితికి వెళ్లి నెలలపాటు మంచానికి పరిమితం అయ్యానని బాధితుడు కృష్ణ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది జూలై 21న అపెండిక్స్ సమస్యతో బంధన్ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన కృష్ణకు.. అదే రోజు సాయంత్రం 6 గంటలకు.. 4 గంటల పైనే వైద్యులు ఆపరేషన్ చేశారు. ఈ క్రమంలో పెద్ద పేగుకు రంధ్రం పడటంతో రోగి శరీరం మొత్తం ఇన్‌ఫెక్షన్ స్ప్రెడ్ అయి పరిస్థితి విషమించింది. ఒకరోజు తర్వాత అది గ్రహించిన కుటుంబ సభ్యులు.. వైద్యులను అడగగా.. ఎవరూ స్పందించకపోవడంతో.. ఆపరేషన్ వికటించిందని భావించి.. జూలై 23 రాత్రి వరంగల్ మెడికవర్ హాస్పటల్‌కు



తీసువెళ్లారు. అక్కడ వైద్యులు రోగిని చెక్ చేసి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించాలని సూచించారు. దాంతో ఆ రాత్రే బేగంపేట మెడికవర్ హాస్పటల్‌కి వెళ్లి అడ్మిట్ అయ్యారు. పెద్దలతో ‘బంధన్’కు బంధాలు..! మెడికవర్ ఆస్పత్రికి చేరుకునే సరికి రోగి శరీరం మొత్తం ఇన్ఫెక్షన్ సోకి పరిస్థితి విషమించింది. మరో 6గంటలు ఆలస్యం అయితే ప్రాణానికి ప్రమాదమని అక్కడి సీనియర్ వైద్యులు తెలిపారు. అక్కడ ట్రీట్‌మెంట్ అనంతరం బాధితుడు కృష్ణ తన ఆరోగ్యం కొంత కుదుటపడిన తర్వాత బంధన్ హాస్పిటల్‌కి వెళ్లి తనకు జరిగిన అన్యాయంపై నిలదీశాడు. దానికి వైద్యులు నిర్లక్ష్యమైన సమాధానాన్నిస్తూ తమ వెనుక పెద్దపెద్ద రాజకీయ నాయకులు ఉన్నారని హాస్పటల్ రాజకీయ నాయకులదేనని బెదిరిస్తూ వస్తున్నారు. ‘మా బంధన్ హాస్పిటల్ ఓపెన్ చేసింది కూడా ఓ మంత్రినే’ అని తెలుసుకోవాలని బెదిరించినట్టు బాధితుడు ఆరోపించాడు. తనకు జరిగిన అన్యాయంపై బాధితుడు ఆధారాలతో హన్మకొండ డీఎంహెచ్‌వోకు, ఐఎంఏ వాళ్లకు ఫిర్యాదు చేశాడు. ఐఎంఏ పెద్దల ముందు తాము బాధితుడు కృష్ణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించామంటూ ఒప్పుకున్నారు. కానీ, ఆ హాస్పిటల్ మీద వైద్యులపై చర్యలు తీసుకునే అధికారం తమకు లేదంటూ ఐఎంఏ డాక్టర్లు స్పష్టం చేశారు.

### రిపోర్ట్‌కు ఇంకెంత టైం కావాలో?

అనంతరం బాధితుడు డీఎంహెచ్‌వోను గతేడాది నవంబర్‌లో సంప్రదించగా.. 16 డిసెంబర్ 2024న వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్‌కు ఎక్స్‌పర్ట్స్(నిపుణుల) కమిటీ రిపోర్ట్ ఇవ్వాలని కోరారు. కానీ ఎంజీఎం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి నివేదిక రాకపోవడంతో బంధన్ హాస్పిటల్‌పై, వారి వైద్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నామని అధికారులు తెలుపుతున్నారని బాధితుడు కృష్ణ వెల్లడించారు. ఈ ఏడాది కాలంలో బంధన్ హాస్పిటల్‌లో ఇలాంటి ఘటనలు రెండు..మూడు జరిగాయని, అందులో ఓ వ్యక్తి ఇటీవల మృతి చెందారని కృష్ణ వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన ఎంక్వయిరీ పూర్తి చేసి.. తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# యుద్ధ విమానాలు కోల్పోయింది నిజమే: సీడీఎస్ అనిల్ చౌహాన్



న్యూఢిల్లీ మే 31 బీ: ఆపరేషన్ సింధూర్ సమయంలో భారతీయ యుద్ధ విమానాలు కూలినట్లు పాకిస్థాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆ అంశంపై ఇవాళ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ రియాక్ట్ అయ్యారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో యుద్ధ విమానాల కూల్చివేత ప్రశ్నకు స్పందించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో యుద్ధ విమానాలు కూలిన మాట వాస్తవమే అని అంగీకరించారు. కానీ ఎన్ని యుద్ధ విమానాలు కూలాయన్న ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. యుద్ధ విమానం కూలిందా అన్న అంశం ముఖ్యమైంది కాదు అని, ఎందుకు కూలయన్నదే కీలక అంశం అవుతుందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.